N₹T
AP Non Resident Telugu Society

# E - Magazine November 2025 Edition






N₹T
AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

# విశాఖ సీఐఐ సదస్సులో ఏపీఎన్ఆర్టీఎస్

» ఎన్నార్టీల నాయకత్వ పటిమను చాటి చెప్పిన ఎన్ఆర్టీఎస్

» ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటుతున్న ప్రవాస తెలుగు ప్రజలు

» ఏపీ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించనున్న ఎన్నార్టీలు

» ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నార్టీల సన్నాహాలు

2024లో ఏపీ సీఎంగా చంద్రబాబు పగ్గాలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు సేకరించడం కోసం అహర్నిశలు పాటుబడుతున్నారు. చంద్రబాబుతోపాటు మంత్రి లోకేశ్ కూడా పెట్టుబడుల వేటలో పలుమార్లు విదేశాలలో పర్యటించారు. ఈ క్రమంలోనే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో





info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమ మంత్రిత్వ శాఖకు చెందిన పరిశ్రమలు మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక చేరిక విభాగం (డీపీఐఐటీ) మరియు భారత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ సదస్సును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి.

'టెక్నాలజీ, ట్రస్ట్, అండ్ ట్రేడ్: న్యూ జియోఎకనామిక్ ఆర్డర్ నావిగేషన్' థీమ్ తో ఈ సదస్సు జరిగింది. కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖా మంత్రి పియూష్ గోయల్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎంఎస్ఎంఈ, ఎన్నారై ఎంపవర్మెంట్ & రూరల్ పోవర్టీ ఎలిమినేషన్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ రవి వేమూరు, పలు దేశాల నుంచి వచ్చిన ఎన్నార్టీలు, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

ఈ సదస్సులో ఏపీఎన్నార్టీఎస్ తన ఉనికిని చాటుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీలు), అధునాతన డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మారే సామర్థ్యముందని ఏపీఎన్నార్టీఎస్ వెల్లడించింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించగలిగే సత్తా నవ్యాంధ్రకు ఉందని తెలిపింది. రాబోయే పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగతిలో ఎన్నార్టీలు కీలక పాత్ర పోషించనున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ఎన్నార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు, మంత్రులు, అధికారులతో జరిగిన సమావేశం సందర్భంగా ఈ విషయంపై లోతైన చర్చ జరిగింది.

ఏపీ ఆర్థిక వ్యవస్థ విస్తరణకు ఎన్ఆర్టీ పెట్టుబడులు ఏ విధంగా వేగవంతం చేయాలన్న అంశంపై చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి మరియు కాకినాడ వంటి నగరాల సామర్థ్యం, అభివృద్ధిపై చర్చ జరిపారు. కనెక్టివిటీ, గ్రేడ్-ఏ ఆఫీసు స్పేస్‌లు, నమ్మకమైన విద్యుత్ వ్యవస్థలు మరియు అధునాతన ఏఐ కంప్యూట్ సామర్థ్యాలతో ఈ నగరాలను బలోపేతం చేయడంపై ఫోకస్ చేశారు. భవిష్యత్తులో వినూత్న ఆవిష్కరణలకు ఈ నగరాలు కీలకం కాబోతున్నాయని అభిప్రాయపడ్డారు.

ఫార్మాస్యూటికల్స్, మెరైన్ ప్రొడక్ట్స్, వ్యవసాయం, టెక్స్ టైల్స్, ఈవీ కాంపోనెంట్స్, ఉత్పాదక రంగాలలో ఎగుమతులకున్న అవకాశాలపై కూడా చర్చించారు. విదేశీ పెట్టుబడులకు మార్గాలు, ఫెమా(FEMA) నిబంధనలు, రిపాట్రియేషన్ అనుకూల నిబంధనలపై తమ అభిప్రాయాలను అందరూ పంచుకున్నారు. జీసీసీలు, లాజిస్టిక్స్, ఎగుమతి యూనిట్లు, మౌలిక సదుపాయాల రంగాలలో ఎన్ఆర్టీల పెట్టుబడుల సరళీకరణ లక్ష్యంగా చర్చ జరిగింది.

ఈ అంతర్గత సమావేశానికి ఎంఎస్ఎంఈ, ఎన్నారై ఎంపవర్ మెంట్ అండ్ రూరల్ పోవర్టీ ఎలిమినేషన్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఏపీలో ప్రపంచ స్థాయి డిజిటల్ ఎకో సిస్టమ్‌ల నిర్మాణంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజల పాత్ర కీలకం కానుందని ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ రవి వేమూరు అన్నారు. ఈ ప్యానెల్ కు సుభకర్ సూరపనేని మోడరేటర్‌గా వ్యవహరించారు. కానూరి శేషుబాబు, సూర్య బెజవాడ, రాధాకృష్ణ రవి తదితరులు ఈ ప్యానెల్ లో ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీ ట్రెండ్స్, లీగల్ కంప్లయన్స్, నిర్మాణ అవకాశాలు, పెట్టుబడి మార్గాల గురించి వివరించారు. మౌలిక సదుపాయాలు, ఎగుమతి పాలసీలు, లీగల్ ఫ్రేమ్‌వర్క్ తో టెక్నాలజీ, వాణిజ్యం, మాన్యుఫాక్చరింగ్ రంగాలలో జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, అందులో ఎన్నార్టీలు కీలక పాత్ర పోషిస్తారని ప్యానెల్ దృఢ విశ్వాసంతో ఉంది.

# అమరావతికి మణిమకుటంగా ఎన్ఆర్‌టీ ఐకాన్ టవర్

» అంతర్జాతీయ స్థాయి హంగులతో ట్విన్ టవర్స్ డిజైన్
» రూ.600 కోట్ల అంచనా వ్యయంతో 35 అంతస్తుల నిర్మాణం
» అమరావతి నడిబొడ్డున 5 ఎకరాల సువిశాల స్థలంలో టవర్



అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఏపీ సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా సరే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలోనే అమరావతిలో పలు భవనాల నిర్మాణాలు వడివడిగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమరావతి అభివృద్ధిలో ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ కీలక పాత్ర పోషించనుంది. ప్రత్యేకంగా ఎన్నారైల కోసం అమరావతిలో ఎన్నార్టీ ఐకాన్ టవర్ నిర్మించనున్నారు.

ఎన్నారైలకు మాత్రమే...

అమరావతి ఆత్మను, స్థానిక వారసత్వాన్ని ఎన్ఆర్‌టీ ఐకాన్ టవర్ ప్రతిబింబిస్తుంది. ఎన్నారైల..ప్రత్యేకించి ప్రవాసాంధ్రుల బలమైన మద్దతుతో ఏపీఎన్నార్టీఎస్, ఏపీసీఆర్‌డీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ టవర్ రూపుదిద్దుకోనుంది. గృహ, వాణిజ్య, ఉద్యోగ సముదాయాల కలయికతో ఈ టవర్ నిర్మాణం జరగనుంది. ఈ భవనంలో ఫ్లాట్లను, ఆఫీస్ స్పేస్ ను ప్రవాసాంధ్రులకు మాత్రమే విక్రయించనున్నారు.

### పీ4 విధానంలో నిర్మాణం

అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ లో ఐకాన్ టవర్ ఉండనుంది. అమరావతిలోని కీలక ప్రాంతాలను కలుపుతూ ఈ నిర్మాణం చేపట్టనున్నారు. భారతీయ మరియు అంతర్జాతీయ నగరాలకు దీటుగా అంబరాన్ని తాకే విధంగా ఈ ఎత్తైన భవనం నిర్మితం కానుంది. హైదరాబాద్ సైబర్ టవర్ లా కాకుండా, ఎన్ఆర్‌టీ ఐకాన్ టవర్ ను పీ4 (పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పద్ధతిలో నిర్మించబోతున్నారు. ప్రజలు, పౌర సమాజం, ప్రైవేట్ సంస్థలు ఈ ఐకాన్ టవర్ నిర్మాణంలో భాగస్వాములు కావొచ్చు.

అమరావతికి మణిమకుటంగా భావిస్తున్న ఎన్నార్టీ



ఐకాన్ టవర్ ను అంతర్జాతీయ స్థాయి హంగులతో నిర్మించనున్నారు. 600 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 5 ఎకరాల విస్తీర్ణంలో భారీ ట్విన్ టవర్స్ భవనంగా ఎన్నార్టీ ఐకాన్ టవర్ రూపుదిద్దుకోనుంది. ఆంధ్రా రాజధాని అమరావతిలోని మొదటి ఆంగ్ల అక్షరం ‘A’ మాదిరిగా ఈ ఐకాన్ టవర్ నిర్మాణం ఉంటుంది. రెండు టవర్లను కలుపుతూ టవర్ల మధ్యలో గ్లోబ్ ఉంటుంది. ఈ ఐకాన్ టవర్ కు గ్లోబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

ఈ ఐకాన్ టవర్ లో 3 అంతస్తులు, 2 టవర్లు ఉంటాయి. నార్త్ రెసిడెన్షియల్ టవర్ ను గృహావసరాల కోసం ప్లాట్లుగా నిర్మించనున్నారు. ఇక, సౌత్ ఆఫీస్ టవర్ ను ఐటీ కంపెనీలు, ఆఫీసుల కోసం కేటాయించారు. టవర్ లోని పై నాలుగు అంతస్తులు ఈ రెండు టవర్లను కలుపుతాయి. పనోరమిక్ అబ్జర్వేటరీ డెక్, ఇన్ఫినిటీ పూల్, హెలిప్యాడ్ ఉంటాయి. 18వ, 21వ అంతస్తుల మధ్య "గ్లోబ్" నిర్మాణం ఉంటుంది.

స్థలాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసం కోర్ మరియు షెల్ లుగా ఈ భవనం నిర్మాణం జరగనుంది. అందుకే, నిర్మాణపరంగా ధృఢంగా, చూసేందుకు ఆకర్షణీయంగా ఈ ఐకాన్ టవర్ ను నిర్మిస్తున్నారు.

## రెసిడెన్షియల్ టవర్:

కృష్ణా నది ఎదురుగా రెసిడెన్షియల్ టవర్ ఉంటుంది. ఒక్కో ఫ్లోర్ 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండి అత్యాధునిక హంగులతో ఖరీదైన అపార్ట్ మెంట్ కలిగి ఉంటుంది. భద్రత, గోప్యత ఉండేలాగా ప్రత్యేకంగా అపార్ట్ మెంట్లు నిర్మించనున్నారు. టవర్ వాక్-టు-వర్క్ లైఫ్‌స్టైల్ ఈ అపార్ట్ మెంట్ల ప్రత్యేకత. రెసిడెన్షియల్ టవర్ నుంచి కమర్షియల్ టవర్‌కు వెళ్లేందుకు 2 ప్యాసింజర్ లిఫ్ట్ లు ఉంటాయి. వాటి ద్వారా ఇంటి నుంచి ఆఫీసుకు నిమిషాలలో వెళ్లొచ్చు. ఫైర్-రేటెడ్ సర్వీస్ స్టెయిర్‌కేస్‌లు, ఒక ఫైర్ ఎలివేటర్, డిజిగ్నేటెడ్ వెర్టికల్ రిఫ్యూజీ ఏరియా కూడా ఉన్నాయి.

## కమర్షియల్ టవర్:

కమర్షియల్ టవర్ వ్యాపార, వాణిజ్య, ఐటీ కార్యాలయాల కోసం రూపొందించనున్నారు.

అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ ను ఇక్కడి లాబీ నుంచి అతి దగ్గరగా వీక్షించవచ్చు. కనెక్టింగ్ టాప్ ఫ్లోర్లు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 360 వర్క్ స్పేస్ ను అందిస్తాయి. అగ్ని ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లేందుకు ఫైర్ రిఫ్యూజ్ ఏరియాలు ఉన్నాయి. 19వ మరియు 20వ ఫ్లోర్ల నుండి సెంట్రల్ గ్లోబ్ కు, రెస్టారెంట్ స్పేస్ కు చేరుకోవచ్చు. ఎల్ ఈడీ స్క్రీన్ తో గ్లోబ్ ప్రతి రాత్రి వెలిగిపోతుంది. ఆకాశాన్నంటేలా నిర్మిస్తున్న ఐకాన్ టవర్ అమరావతికి మణిమకుటంగా మారనుంది.



## రిటైల్ స్పేస్:

పోడియం లెవల్స్ లో రిటైల్ స్పేస్‌లు ఉంటాయి. సెంట్రల్ పార్క్ నుండి కమర్షియల్ రోడ్ వరకు రిటైల్ స్పేస్ విస్తరించి ఉంటుంది. హై-ఎండ్ షాప్‌లు, అద్దెదారులకు ఈ స్పేస్ ఇస్తారు. 17 మీటర్ల ఈస్ట్-వెస్ట్ ఆట్రియం ప్యాసేజ్ ఉంటుంది. పండుగల సందర్భంగా, ప్రమోషన్‌ల కోసం ఈ స్పేస్ వాడుకోవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా ఎన్నార్టీ ఐకాన్ టవర్ ను నిర్మిస్తున్నారు. ఖరీదైన రెసిడెన్షియల్ టవర్ నుంచి కృష్ణా నది అందాలు వీక్షించవచ్చు. కమర్షియల్ టవర్ అమరావతి వృద్ధికి కీలకంగా మారనుంది. రిటైల్ స్పేస్ ల వల్ల వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. 2 బేస్‌మెంట్ లెవల్స్ లో అనేక వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు. గ్రౌండ్ మరియు పోడియం ఏరియాలు సీటింగ్ మరియు గ్యాలరీ జోన్‌లతో సువిశాలమైన స్థలాన్ని అందిస్తాయి.






info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# ప్రవాసాంధ్ర భరోసా బీమా (PBB) - APNRTS ఇన్సూరెన్స్ స్కీమ్

» **రోజుకు అర్ధ రూపాయితో రూ.10 లక్షల బీమా**

» **ప్రవాసాంధ్ర భరోసా బీమాతో కుటుంబానికి కొండంత ధీమా**

ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రత కోసం ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అందిస్తోంది. రోజుకు కేవలం 55 పైసలు చెల్లిస్తే చాలు రూ. 10 లక్షల రూపాయిల విలువైన ప్రమాద బీమా పొందవచ్చు.

'ఇది కేవలం బీమా కాదు ప్రవాసాంధ్రులకు, వారి కుటుంబాలకు కొండంత ధీమా'

### బీమా పొందేందుకు అర్హతలు:

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి

### బీమా ప్రీమియం:

ఉద్యోగులు/వలస కార్మికులు – 3 సంవత్సరాలకు కేవలం రూ.590/-

విద్యార్థులు – ఒక సంవత్సరానికి కేవలం రూ.218/-

### ఈ బీమా వల్ల కలిగే ప్రయోజనాలు:

* బీమా తీసుకున్నవ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా ప్రమాదం వల్ల శాశ్వత అంగ వైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సాయం
* ప్రమాదవశాత్తూ మరణించినవారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించేందుకు లేదా ప్రమాదవశాత్తూ అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకుడితోపాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* ప్రమాదవశాత్తూ మరణించిన లేదా శాశ్వత అంగ వైకల్యం కలిగినవారి కుటుంబసభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి 50 వేల రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తికి లేదా అనారోగ్యం వలన చికిత్సకు అయ్యే ఆసుపత్రిఖర్చులకు లక్ష రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తి లేదా అనారోగ్యం వల్ల ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించిన వ్యక్తికి ఒక సహాయకుడితో కలిపి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* బీమా చేయబడిన ప్రవాసాంధ్ర మహిళలకు(ఉద్యోగులు) బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి, ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ.35 వేలు లేదా సిజేరియన్ ఆపరేషన్, ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.50 వేలు చెల్లింపు. అయితే, పాలసీ బాండ్ జారీ చేసిన తేదీ నుండి కనీసం 9 నెలల వ్యవధి ఉంటేనే ఈ ప్రయోజనం పొందగలరు.
* ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏవైనా సమస్యలు వస్తే ఆ సమస్యల

పరిష్కారానికి అయ్యే న్యాయపరిష్కార ఖర్చుల కోసం 45 వేలరూపాయల వరకు చెల్లింపు

## విద్యార్థులకు లభించే ప్రయోజనాలు:

* బీమా తీసుకున్న విద్యార్థి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం
* ప్రమాదవశాత్తూ మరణించిన విద్యార్థి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించేందుకు లేదా ప్రమాదవశాత్తూ అంగవైకల్యం కలిగిన విద్యార్థిని స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకుడితోపాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన విద్యార్థికి లేదా అనారోగ్యం వలన చికిత్స పొందే విద్యార్థికి అయ్యే ఆసుపత్రి ఖర్చులకు లక్ష రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడి అనారోగ్యం వల్ల చదువు కొనసాగించేందుకు అనర్హుడిగా గుర్తించిన విద్యార్థికి ఒక సహాయకుడితో కలిపి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

## కావాల్సిన పత్రాలు:

* పాస్ పోర్ట్ ముందు పేజీ
* పాస్ పోర్ట్ వెనుక పేజీ
* ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా /సివిల్ ఐడీ/ ఆఫర్ లెటర్)

మరిన్ని వివరాల కోసం ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్లైన్ ను సంప్రదించండి

ఫోన్ నంబర్:
+91 863 2340678

వాట్సాప్:
+91 85000 27678

ఈ-మెయిల్: insurance@apnrts.com

పీబీబీ-రిజిస్ట్రేషన్/నమోదు: https://apnrts.ap.gov.in/insurance

## గమనిక:

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ప్రవాసాంధ్రుల కోసం ప్రత్యేకంగా ఈ బీమా పథకాన్ని రూపొందించారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలపై ఈ బీమా పథకం ఎటువంటి ప్రభావం చూపదు. ఈ పథకంలో చేరిన వారి కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వం అందించే పథకాలు యథావిధిగా వస్తాయి. ఎటువంటి అపోహలు వద్దు.

**ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు వివరాలు**

| వివరాలు | ఉద్యోగుల సంఖ్య | విద్యార్థుల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| పీబీబీ-24 అక్టోబరు 2025 నుంచి 30 నవంబరు 2025 వరకు ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు/రిజిస్ట్రేషన్ వివరాలు | 1951 | 61 | 2012 |

**ఆలస్యం, అమృతం, విషం అన్నారు పెద్దలు! ప్రవాసాంధ్రులారా...ఇంకెందుకు ఆలస్యం?**
**ఈ రోజే ప్రవాసాంధ్ర బీమా పథకంలో చేరండి...మీకు తెలిసిన వారినీ చేర్పించండి!**


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్లైన్
+91 863 2340678
+91 85000 27678


N₹T
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్ర భరోసా బీమా
ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం APNRT Society ద్వారా అందిస్తున్న పథకం "ప్రవాసాంధ్ర భరోసా బీమా'
18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఉద్యోగులు లేదా వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం 590/- రూపాయలు.... విద్యార్థులు అయితే ఒక సంవత్సరానికి కేవలం 218/- రూపాయలు చెల్లించి ఈ బీమా పొందవచ్చు.
ఈ బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం.
ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు లక్ష రూపాయిలు వరకు....
బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు 50 వేల రూపాయిలు వరకు....
మరెన్నో ప్రయోజనాలు....
కావాల్సిన పత్రాలు డాక్యుమెంట్స్ : పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ, పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ, ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్).
PBB
Scan & Login for PBB Registration
మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678 ,
వాట్సాప్ నెంబర్ +91 8500027678, insurance@apnrts.com ను సంప్రదించగలరు.

N₹T
AP Non Resident Telugu Society

# Pravasandhra Bharosa Bima

**Insurance policy for Telugu Students Worldwide is at**

## 218/- only for 1 year

*(Age group in between 18-60 old)*

- The Government of Andhra Pradesh, through APNRT Society, has launched the Pravasandhra Bharosa Bima (PBB) scheme to ensure safety and support for AP students studying overseas.

**Benefits for Students:**

- 1. **Accidental Death / Permanent Disability:** ₹10,00,000 coverage for accidental death or permanent disability while studying abroad.
- 2. **Airfare Reimbursement (Insured / Dead Body + Attendant):** Economy class airfare for the insured or mortal remains, plus one attendant, in case of accidental death or permanent disability.
- 3. **Medical Expenses:** Up to ₹1,00,000 per policy period due to accidental injuries (maximum ₹50,000 per hospitalization – valid worldwide).
- 4. **Airfare Reimbursement (If Medically Unfit):** One-way airfare to India if the insured becomes medically unfit due to an accident and cannot continue studies.



**Required Documents: For Employees / Migrant Workers & Students:**

- *Passport (Front & Back); Andhra Pradesh Address Proof*
- *Visa / Work Permit / Employment Proof/ Offer Letter / Education Proof*

**Scan & Login for PBB Registration**

**For Enquiry: APNRTS 24/7 - Helpline Number +91 863 2340678, Whatsapp Number : +91 8500027678, Email us at : insurance@apnrts.com**

# ఏపీఎన్ఆర్టీఎస్ నవంబర్-2025 హెల్ప్ లైన్ రిపోర్ట్

ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రత అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) ప్రపంచ దేశాల్లోని ప్రవాసాంధ్రులకు ఎన్నో సేవలను అందిస్తూ వారికి అండగా ఉంటోంది.

## ఏపీఎన్నార్టీఎస్ అందిస్తున్న సేవలు:

* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుల భౌతికకాయాలను విమానాశ్రయాల నుండి వారి స్వగ్రామాలకు తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సర్వీస్
* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుడిపై ఆధారపడిన కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక ఆసరా
* ప్రవాసాంధ్రులను స్వదేశానికి తీసుకురావడం (రీపాట్రియేషన్)
* ఆమ్నెస్టీ ప్రకటించినపుడు ప్రవాసులను స్వదేశానికి తీసుకురావడం
* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుల మృతదేహాలు స్వదేశానికి తరలించేందుకు రవాణాఖర్చులు
* విదేశాలకు వెళ్ళే వలసదారులకు ముందస్తు అవగాహనా సదస్సుల నిర్వహణ
* ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్, ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్
* తిరుమల తిరుపతితోపాటు 7 ప్రముఖ దేవాలయాల దర్శన సేవలు, ఇతర సేవలు ఉచితం
* ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్ళే వారికి విద్యావాహిని ద్వారా సహాయం

## ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్:

2025 నవంబర్ నెలలో ప్రవాసాంధ్రుల నుండి ఏపీఎన్నార్టీఎస్ హెల్ప్ లైన్ కు మొత్తం 3458 ఫోన్ కాల్స్ స్వీకరించింది. వారి సందేహాలను, సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసింది. ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులు, ప్రభుత్వ శాఖలు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల నుండి ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించింది. ఆయా దేశాల్లోని ఇండియన్ ఎంబసీలు, ఏపీఎన్నార్టీఎస్ కో ఆర్డినేటర్ల సహాయసహకారాలతో ఎన్నార్టీల సమస్యలను పరిష్కరించింది. బాధితుల కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తుంది.

## ప్రవాసాంధ్రుల నుంచి నవంబర్ నెలలో స్వీకరించిన కాల్స్ వివరాలు:

| మొత్తం కాల్స్ సంఖ్య – 3458 | | |
|---|---|---|
| ఇన్ కమింగ్ | ఔట్ బౌండ్ | వాట్సాప్ |
| 1201 | 1673 | 584 |

## ఏపీఎన్నార్టీఎస్ ఉచిత అంబులెన్స్ సేవ:

ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ మరణించిన ప్రవాసాంధ్రుల మృతదేహాలను లేదా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ప్రవాసాంధ్రులను వారివారి స్వగ్రామాలకు తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను ఏపీఎన్నార్టీఎస్ అందిస్తోంది. నవంబరు నెలలో 31 ఉచిత అంబులెన్సు సర్వీసులను అందించింది.

## 2025 నవంబర్ లో అందించిన ఉచిత అంబులెన్స్ సేవలు:

| | పనిచేస్తున్న దేశం | Airport / ఎయిర్‌పోర్ట్ | జిల్లా |
|---|---|---|---|
| 1 | యూఎస్ఏ | బెంగళూరు | చిత్తూరు |
| 2 | కువైట్ | చెన్నై | అన్నమయ్య |
| 3 | ఇజ్రాయిల్ | హైదరాబాద్ | కోనసీమ |
| 4 | కువైట్ | హైదరాబాద్ | పశ్చిమ గోదావరి |
| 5 | కువైట్ | హైదరాబాద్ | గుంటూరు |
| 6 | కువైట్ | చెన్నై | వైఎస్ఆర్ కడప |
| 7 | కువైట్ | హైదరాబాద్ | పశ్చిమ గోదావరి |
| 8 | యూఎస్ఏ | హైదరాబాద్ | కృష్ణా |
| 9 | కువైట్ | హైదరాబాద్ | కోనసీమ |
| 10 | కువైట్ | చెన్నై | అన్నమయ్య |
| 11 | కువైట్ | చెన్నై | అన్నమయ్య |
| 12 | కువైట్ | చెన్నై | వైఎస్ఆర్ కడప |
| 13 | యూఏఈ | హైదరాబాద్ | కోనసీమ |
| 14 | కువైట్ | హైదరాబాద్ | వైఎస్ఆర్ కడప |
| 15 | కువైట్ | హైదరాబాద్ | పశ్చిమ గోదావరి |
| 16 | యూఎస్ఏ | హైదరాబాద్ | గుంటూరు |
| 17 | కువైట్ | హైదరాబాద్ | కృష్ణా |
| 18 | బహ్రైన్ | హైదరాబాద్ | కోనసీమ |
| 19 | యూఎస్ఏ | హైదరాబాద్ | బాపట్ల |
| 20 | బహ్రైన్ | బెంగళూరు | అన్నమయ్య |
| 21 | యూఎస్ఏ | హైదరాబాద్ | ఎన్టీఆర్ |
| 22 | కువైట్ | చెన్నై | అన్నమయ్య |
| 23 | కువైట్ | చెన్నై | అన్నమయ్య |
| 24 | కువైట్ | హైదరాబాద్ | పశ్చిమ గోదావరి |
| 25 | బహ్రైన్ | హైదరాబాద్ | కోనసీమ |
| 26 | ఒమన్ | హైదరాబాద్ | శ్రీకాకుళం |
| 27 | కువైట్ | బెంగళూరు | అన్నమయ్య |
| 28 | యూఎస్ఏ | హైదరాబాద్ | ఏలూరు |
| 29 | యూఏఈ | హైదరాబాద్ | శ్రీకాకుళం |
| 30 | ఒమన్ | హైదరాబాద్ | గుంటూరు |
| 31 | యూఏఈ | హైదరాబాద్ | శ్రీకాకుళం |




## ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి కృషి

* ఏపీఎన్నార్టీఎస్ సాయంతో పరిష్కారం
* ఎంబసీకు ఈ–మెయిల్ రాయడం ద్వారా సాయం
* ప్రవాసాంధ్రుల అభ్యర్థనలను ఎంబసీలకు పంపడం, పరిష్కరించడం

ఒమన్ నుండి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, కోనసీమ, అన్నమయ్య జిల్లాలకు.. కంబోడియా నుండి కువైట్ నుండి అన్నమయ్య, కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలకు...మయన్మార్ నుంచి అనకాపల్లి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లా, విశాఖపట్నం, కృష్ణా జిల్లాలకు....బహ్రెయిన్ నుండి పశ్చిమ గోదావరి జిల్లాకు, యూఏఈ నుండి శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వలసదారులను క్షేమంగా స్వదేశానికి ఏపీఎన్నార్టీఎస్ తీసుకువచ్చింది.

విదేశాల్లో చదువుకుని ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్లుగా పనిచేస్తున్న వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం మెయిల్స్ పంపించింది.

యుఏఈలో విజయనగరం జిల్లాకు చెందిన వ్యక్తి జైలు శిక్ష పూర్తి చేసుకున్నాడు. ఆ వ్యక్తిని ఎంబసీ సాయంతో స్వదేశానికి తీసుకువచ్చింది.

యూఎస్ఏ నుండి కృష్ణా జిల్లాకు, ఒమన్ నుండి శ్రీకాకుళం జిల్లాకు, బహ్రెయిన్ నుండి కడప జిల్లాకు, తూర్పు గోదావరి జిల్లాకు, ఇజ్రాయిల్ నుండి తూర్పు గోదావరి జిల్లాకు, కువైట్ నుండి కృష్ణా జిల్లాకు సంబంధించి అభ్యర్థనలు వచ్చాయి. ఆయా దేశాల ఎంబసీలతో ఏపీఎన్నార్టీఎస్ సమన్వయం చేసుకుంది.

మృతదేహాలను భారత్ కు రప్పించడంతో పాటు వారి స్వస్థలాల వరకు ఉచిత అంబులెన్స్ సేవను ఏపీఎన్నార్టీఎస్ అందించింది.

ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లి అనుకోని పరిస్థితుల్లో వివిధ కేసుల్లో ఇరుక్కొని జైలుపాలైన ప్రవాసాంధ్రుల కోసం ఇండియన్ ఎంబసీకి ఏపీఎన్నార్టీఎస్ మెయిల్స్ పంపించింది. యూకేలో గుంటూరుకు చెందిన వ్యక్తి, కువైట్ లో అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి, సౌదీ అరేబియాలో నెల్లూరుకు చెందిన వ్యక్తి రకరకాల కేసుల్లో అరెస్టయ్యారు.

ఇక, యూఏఈలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి కనిపించకుండా పోయారంటూ వచ్చిన ఫిర్యాదుపై ఏపీఎన్నార్టీఎస్ స్పందించింది. అతడి జాడ కనుగొని తిరిగి తీసుకువచ్చేందుకు ప్రయత్నం జరుగుతోంది.

యూఏఈ నుండి పశ్చిమ గోదావరి జిల్లాకు, యూకే నుండి గుంటూరు జిల్లాకు మృతదేహాల తరలింపులో సాయం కోరుతూ వచ్చిన అభ్యర్థనల పరిష్కారానికి కృషి జరుగుతోంది.

కువైట్ నుండి ఎన్టీఆర్, అన్నమయ్య, పల్నాడు, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాలకు, యూఏఈ నుండి ఏలూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలకు, బంగ్లాదేశ్ నుండి విజయనగరం జిల్లాకు, ఒమన్ నుండి కోనసీమ, అన్నమయ్య, విశాఖపట్నం జిల్లాలకు, మాలావి నుండి అన్నమయ్య జిల్లాకు, సింగపూర్ నుండి ఎన్టీఆర్ జిల్లాకు, మయన్మార్ నుండి విశాఖపట్నం జిల్లాకు, సౌదీ అరేబియా నుండి అన్నమయ్య జిల్లాకు, కోనసీమ జిల్లాకు తిరిగివెళ్లడం(రీపాట్రియేషన్) కోసం వచ్చిన అభ్యర్థనల పరిష్కారానికి కృషి జరుగుతోంది.

## 2025 నవంబర్ నెలలో ప్రవాసాంధ్రుల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ఈ మెయిల్ వ్రాసిన, పరిష్కరించిన వివరాలు:

**స్వదేశానికి తిరిగిరావడం (రీపాట్రియేషన్) కోసం వచ్చిన అభ్యర్థనలు:**

**నవంబర్ 2025లో పరిష్కరించిన ఫిర్యాదులు**

| | ఫిర్యాదుదారుని జిల్లా | దేశం | కేటగిరీ |
|---|---|---|---|
| 1 | తూర్పు గోదావరి | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 2 | విశాఖపట్నం | మలేషియా | తిరిగి తీసుకురావడం |
| 3 | పశ్చిమ గోదావరి | ఒమాన్ | తిరిగి తీసుకురావడం |
| 4 | పల్నాడు | మాలి | తిరిగి తీసుకురావడం |
| 5 | అనకాపల్లి | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 6 | విశాఖపట్నం | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 7 | విశాఖపట్నం | కంబోడియా | తిరిగి తీసుకురావడం |
| 8 | విజయనగరం | లావోస్ | తిరిగి తీసుకురావడం |
| 9 | కాకినాడ | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 10 | శ్రీ సత్యసాయి | కువైట్ | జీతం బకాయిలు |
| 11 | కోనసీమ | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 12 | కోనసీమ | ఒమన్ | ఇతరాలు |
| 13 | అన్నమయ్య | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 14 | అన్నమయ్య | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 15 | విశాఖపట్నం | కంబోడియా | తిరిగి తీసుకురావడం |
| 16 | తూర్పు గోదావరి | ఇజ్రాయిల్ | మృతదేహం తరలింపు |
| 17 | పశ్చిమ గోదావరి | బహ్రైన్ | తిరిగి తీసుకురావడం |
| 18 | శ్రీకాకుళం | యూఏఈ | తిరిగి తీసుకురావడం |
| 19 | పశ్చిమ గోదావరి | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |

| | ఫిర్యాదుదారుని జిల్లా | దేశం | కేటగిరీ |
|---|---|---|---|
| 20 | కృష్ణా | కంబోడియా | తిరిగి తీసుకురావడం |
| 21 | విశాఖపట్నం | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 22 | కృష్ణా | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 23 | విశాఖపట్నం | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 24 | విజయనగరం | యూఏఈ | డిటెన్షన్ |
| 25 | అన్నమయ్య | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 26 | ఎన్టీఆర్ | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 27 | కృష్ణ | అమెరికా | మృతదేహం తరలింపు |
| 28 | నెల్లూరు | ఉక్రెయిన్ | యాంటిసిడెంట్ వెరిఫికేషన్ |
| 29 | శ్రీకాకుళం | కిర్గిజ్‌స్తాన్ | యాంటిసిడెంట్ వెరిఫికేషన్ |
| 30 | తూర్పు గోదావరి | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 31 | శ్రీకాకుళం | ఒమన్ | మృతదేహం తరలింపు |
| 32 | వైఎస్ఆర్ కడప | బహ్రెయిన్ | మృతదేహం తరలింపు |
| 33 | తూర్పు గోదావరి | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 34 | కృష్ణా | కువైట్ | మృతదేహం తరలింపు |
| 35 | తూర్పు గోదావరి | బహ్రెయిన్ | మృతదేహం తరలింపు |
| 36 | వైఎస్ఆర్ కడప | కువైట్ | ఏజెంట్లపై ఫిర్యాదు – పీవోఈ |
| 37 | విశాఖపట్నం | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 38 | పశ్చిమ గోదావరి | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 39 | పశ్చిమ గోదావరి | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 40 | కోనసీమ | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 41 | అన్నమయ్య | సౌదీ అరేబియా | తిరిగి తీసుకురావడం |
| 42 | శ్రీకాకుళం | యూఏఈ | తిరిగి తీసుకురావడం |
| 43 | పశ్చిమ గోదావరి | యూఏఈ | తిరిగి తీసుకురావడం |
| 44 | పల్నాడు | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 45 | పశ్చిమ గోదావరి | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 46 | విజయనగరం | బంగ్లాదేశ్ | తిరిగి తీసుకురావడం |
| 47 | గుంటూరు | యూకే | విదేశాల్లో జైలుశిక్ష |
| 48 | అన్నమయ్య | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 49 | కోనసీమ | సౌదీ అరేబియా | తిరిగి తీసుకురావడం |
| 50 | అన్నమయ్య | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 51 | విశాఖపట్నం | మయన్మార్ | తిరిగి తీసుకురావడం |
| 52 | ఎన్టీఆర్ | కువైట్ | తిరిగి తీసుకురావడం |
| 53 | ఎన్టీఆర్ | సింగపూర్ | జైలు/నిర్బంధం |
| 54 | కోనసీమ | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 55 | కోనసీమ | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 56 | అన్నమయ్య | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 57 | అన్నమయ్య | కువైట్ | జైలుశిక్ష |
| 58 | నెల్లూరు | సౌదీ అరేబియా | విదేశాల్లో జైలు |
| 59 | గుంటూరు | యూకే | మృతదేహం తరలింపు |
| 60 | శ్రీకాకుళం | యూఏఈ | గల్లంతు |
| 61 | ఏలూరు | యూఏఈ | తిరిగి తీసుకురావడం |
| 62 | పశ్చిమ గోదావరి | యూఏఈ | మృతదేహం తరలింపు |
| 63 | విశాఖపట్నం | ఒమన్ | తిరిగి తీసుకురావడం |
| 64 | అన్నమయ్య | మలావీ | తిరిగి తీసుకురావడం |

# స్వదేశానికి మృతదేహాల తరలింపుపై కీలక సమాచారం




బతుకుదెరువు కోసం పొట్టచేతబట్టుకొని ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు వేలాదిమంది పలు దేశాలకు వలస వెళ్లారు. అక్కడ కఠినమైన వాతావరణ పరిస్థితులు, ఉద్యోగ నిబంధనలు, యజమానుల వేధింపులు, అక్రమంగా నివసించాల్సిన పరిస్థితులు, ప్రమాదాలు వంటి కారణాలతో చాలామంది విదేశాలలో ప్రాణాలు కోల్పోతుంటారు. అటువంటి వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించడం క్లిష్టమైన ప్రక్రియ.

ఆ వ్యక్తిది సహజమరణమైతే హాస్పిటల్ వాళ్లు డెత్ రిపోర్ట్ ఇచ్చి మృతదేహాన్నిప్రభుత్వ మార్చురీకి తరలిస్తారు. ఆ తర్వాత ఆ డెడ్ బాడీకి సంబంధించి పోలీస్, ఫోరెన్సిక్ దర్యాప్తు పూర్తయి పోలీస్ రిపోర్ట్ వస్తుంది. పోస్టుమార్టం సాధారణంగా అవసరముండదు.

యాక్సిడెంట్ అయితే ఫోరెన్సిక్ దర్యాప్తులో శరీరం లోపల, బయట తగిలిన గాయాలను పరిశీలిస్తారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ తర్వాత అరబిక్, ఇంగ్లీష్ భాషల్లో అధికారికంగా మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ వారు మరణ ధృవీకరణ పత్రం జారీ చేస్తారు.

### మృతదేహాన్ని తరలించేందుకు అవసరమైన డాక్యుమెంట్లు:

మృతదేహాన్ని భారత్ లోని స్వస్థలానికి తరలించేందుకు ఎంబసీకి ఈ డాక్యుమెంట్లు తప్పనిసరిగా సమర్పించాలి. మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ జారీ చేసిన డెత్ సర్టిఫికెట్, పోలీస్ రిపోర్ట్, ఫోరెన్సిక్ రిపోర్ట్ (యాక్సిడెంట్ కేసుల్లో), యజమాని ఇచ్చిన లెటర్ (ఉంటే), కుటుంబం నుండి వచ్చిన అభ్యర్థన. అవి పరిశీలించిన తర్వాత ఎంబసీ కొన్ని పత్రాలు జారీ చేస్తుంది. కాన్సులర్ డెత్ సర్టిఫికేట్ (Consular Death Certificate), భారత్ కు మృతదేహం తరలించేందుకు నిరభ్యంతర పత్రం (NOC for Repatriation to India), పాస్ పోర్ట్ క్యాన్సిలేషన్ / ఈసీ ఇష్యూ (Passport Cancellation / EC Issue). ఈ పత్రాలన్నీ ఉంటేనే మృతదేహాన్ని భారత దేశానికి పంపగలం.

అంతేకాకుండా, విదేశాలలో సంబంధింత ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ అనుమతి పొందిన కేంద్రాల్లో శవాన్ని ఎంబాల్మ్ చేస్తారు. కొన్ని రకాల రసాయనాలతో మృతదేహాన్ని జింక్ తో చేసిన ఎయిర్ టైట్ శవ పేటికలో భద్రపరిచే ప్రక్రియను



ఫోరెన్సిక్ రిపోర్ట్, భారత్ లో మృతదేహాన్ని తీసుకునే వ్యక్తి ఐడీ.

కుటుంబ సభ్యుల ఐడీ చెక్ చేసి కస్టమ్స్ మరియు ఎయిర్ పోర్ట్ హెల్త్ ఆఫీసర్ (APHO) క్లియరెన్స్ ఇస్తారు. మృతదేహాన్ని తీసుకుని వెళ్లేందుకు వచ్చిన వ్యక్తి నుంచి ఓ లెటర్ తీసుకుని డెడ్ బాడీని ఇస్తారు.

ఎంబాల్మింగ్ చేయడంతో 24–48 గంటల వరకు మృతదేహం కుళ్లిపోకుండా ఉంటుంది.

సాధారణంగా మృతుడు లేదా మృతురాలి కుటుంబమే మృతదేహం తరలింపు ఖర్చు భరిస్తుంది. పని ప్రదేశంలో చనిపోతే యజమాని లేదా కంపెనీ భరిస్తుంది. అసాధారణ పరిస్థితుల్లో ఇండియన్ ఎంబసీ ఐసీడబ్ల్యూఎఫ్ ద్వారా ఉచితంగా మృతదేహాన్ని భారత్ కు పంపుతుంది.

సాధారణ మరణాల్లో డాక్యుమెంట్లు, ఎంబాల్మింగ్, ఎయిర్ టికెట్ సరిగ్గా ఉంటే 2-10 రోజుల్లో మృతదేహాన్ని కువైట్ అధికారులు ఇండియాకు పంపుతారు. ఏవైనా విచారణలు ఉంటే 1-4 వారాల సమయం పడుతుంది.

ఎంబాల్మింగ్ అంటారు. ఎంబాల్మింగ్ జరగకుండా మృతదేహాన్ని కార్గో విమానంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. ఎంబాల్మింగ్ సర్టిఫికెట్, శవ పేటిక సీల్ చేసిన సర్టిఫికెట్, ఎంబాల్మింగ్ చేసినట్లు రుజువు చేసే స్టికర్(మృతుల పేరు, పాస్ పోర్ట్ నంబర్, మృతదేహం ఏ విమానాశ్రయానికి తరలిస్తున్నారు) ఉంటేనే ఎయిర్ పోర్ట్ అధికారులు తరలింపునకు అనుమతిస్తారు.

## మృతదేహాన్ని రవాణా చేసే ఎయిర్లైన్స్ వివరాలు:

కువైట్ ఎయిర్ వేస్, ఎమిరేట్స్, ఫ్లై దుబాయ్, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్, ఖతార్ ఎయిర్ వేస్. అయితే, మృతదేహం తరలించే దేశం, ఎయిర్ లైన్స్ ను బట్టి తరలింపు ఖర్చులో వ్యత్యాసం ఉంటుంది. మనదేశంలో హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, బెంగుళూరు విమానాశ్రయాల్లో మృతదేహాలను తీసుకునే సౌకర్యం ఉంది.

## మృతదేహాన్ని కార్గోలో పంపడానికి అవసరమైన పత్రాలు:

విదేశాల్లోని భారత ఎంబసీ జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (NOC), డెత్ సర్టిఫికెట్, ఎంబాల్మింగ్ సర్టిఫికెట్, శవ పేటిక సీల్ చేసిన సర్టిఫికెట్, పోలీస్/

## వీసా, పాస్ పోర్ట్ లేకుండా మృతదేహాన్ని ఇండియాకు పంపగలమా?

చనిపోయిన వ్యక్తికి వీసా, పాస్ పోర్ట్ లేకున్నా మృతదేహం రవాణా చట్టపరంగా సాధ్యమే. తమ దేశంలో ఆ వ్యక్తిని అనధికార పౌరుడిగా నమోదు చేసి విచారణ జరుపుతారు. వేలిముద్రలు, మొబైల్ డేటా ద్వారా ఆ వ్యక్తిని గుర్తించే ప్రయత్నం చేస్తారు. తప్పనిసరైతే పోస్టుమార్టం చేస్తారు. ఎమర్జెన్సీ సర్టిఫికెట్, కాన్సులర్ డెత్ సర్టిఫికెట్, రిపాట్రియేషన్ ఎన్ వోసీ ల ద్వారా మృతదేహాన్ని భారత్ కు పంపవచ్చు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# ఏపీఎన్ఆర్టీఎస్ అందిస్తున్న అంబులెన్స్ మరియు ఎక్స్ గ్రేషియా సేవల వివరాలు

ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రత అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS). ప్రపంచ దేశాల్లోని ప్రవాసాంధ్రులకు ఏపీఎన్నార్టీఎస్ ఎన్నో సేవలను అందిస్తూ వారికి అండగా ఉంటోంది.



## ఏపీఎన్నార్టీఎస్ అందిస్తున్న సేవలు:

* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుల భౌతికకాయాలను విమానాశ్రయాల నుండి వారి స్వగ్రామాలకు తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సర్వీస్
* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుడిపై ఆధారపడిన కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక ఆసరా
* ప్రవాసాంధ్రులను స్వదేశానికి తీసుకురావడం (రీపాట్రియేషన్)
* ఆమ్నెస్టీ ప్రకటించినపుడు ప్రవాసులను స్వదేశానికి తీసుకురావడం
* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుల మృతదేహాలు స్వదేశానికి తరలించేందుకు రవాణాఖర్చులు
* విదేశాలకు వెళ్ళే వలసదారులకు ముందస్తు అవగాహనా సదస్సుల నిర్వహణ
* ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్, ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్
* తిరుమల తిరుపతితోపాటు 7 ప్రముఖ దేవాలయాల దర్శన సేవలు, ఇతర సేవలు ఉచితం
* ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్ళే వారికి విద్యావాహిని ద్వారా సహాయం

## ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్:

ఏపీఎన్నార్టీఎస్ హెల్ప్ లైన్ సందేహాలను, సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసింది. ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులు, ప్రభుత్వ శాఖలు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల నుండి ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించింది. ఆయా దేశాల్లోని ఇండియన్ ఎంబసీలు, ఏపీఎన్నార్టీఎస్ కో ఆర్డినేటర్ల సహాయసహకారాలతో ఎన్నార్టీల సమస్యలను పరిష్కరించింది. బాధితుల కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తుంది.

ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ మరణించిన ప్రవాసాంధ్రుల మృతదేహాలను లేదా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ప్రవాసాంధ్రులను వారివారి స్వగ్రామాలకు తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను ఏపీఎన్నార్టీఎస్ అందిస్తోంది. విదేశాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులు లేదా విదేశాల్లో ప్రవాసాంధ్రుల కోసం పనిచేసే సోషల్ వర్కర్లు, ఏపీఎన్నార్టీఎస్ కో ఆర్డినేటర్ల ద్వారా చనిపోయిన వ్యక్తి సమాచారం ఏపీఎన్నార్టీఎస్ కు చేరుతుంది. భారత్ లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, బెంగుళూరు విమానాశ్రయాల నుండి చనిపోయిన వ్యక్తి ఇంటి వరకు ఉచిత అంబులన్స్ ను ఏపీఎన్నార్టీఎస్ ఏర్పాటు చేస్తోంది.

## విదేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరా (ఎక్స్ గ్రేషియా):-

గల్ఫ్ దేశాలలో ప్రమాదవశాత్తూ మరణించిన ప్రవాసాంధ్రులకు ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ఏపీ ప్రభుత్వం రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా ఇస్తోంది. ఉపాధి కోసం వెళ్లి మృత్యువాత పడ్డ బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు, ఆర్థిక చేయూత అందించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం చేస్తోంది.

# అక్రమ ఏజెంట్లపై ఏపీఎన్ఆర్టీఎస్ ఉక్కుపాదం

- » ఏపీఎన్ఆర్టీఎస్‌కు కువైట్‌లోని భారత ఎంబసీసమాచారం
- » హుటాహుటిన స్పందించిన ఏపీఎన్ఆర్టీఎస్
- » అక్రమ ఏజెంట్లుపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐడీకి లేఖ




గల్ఫ్ దేశాలలో పనిచేసేందుకు అక్రమంగా ప్రవాసాంధ్రులను పంపుతున్న నకిలీ ఏజెంట్ల ఆటకట్టించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమన్వయంతో ఏపీఎన్నార్టీఎస్ అన్ని చర్యలు తీసుకుంటోంది. బాధితులు, ఎంబసీల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆయా ప్రభుత్వాలకు తెలుపుతోంది. బాధితుల ఫిర్యాదులను నవంబర్ నెలలో ఈ-మెయిల్ ద్వారా పంపించింది. ఆక్రమ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐడీకి ఏపీఎన్నార్టీఎస్ ఫిర్యాదు లేఖ పంపింది.



# దేవాలయాల దర్శనాల్లో ఎన్నార్ైలకు ఏపీఎన్ఆర్టీఎస్ సాయం

» 8 పుణ్యక్షేత్రాల్లో దర్శనానికి ఏపీఎన్ఆర్టీఎస్ వెబ్ సైట్
» ఎన్నార్ైల విజ్ఞప్తి ప్రకారం దర్శనం తేదీల ఏర్పాటు
» టెంపుల్ ట్రావెల్ లో నమోదుకు ఎన్నార్ైలకు సూచన

ఏపీలోని 8 ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో దర్శనం చేసుకోవాలనుకున్న ప్రవాసాంధ్రులు ఏపీఎన్నార్టీఎస్ వెబ్ సైట్ లో( https://services.apnrts.ap.gov.in/home/travel) తమ అభ్యర్థనను(టెంపుల్ ట్రావెల్) నమోదు చేసుకోవాలి. ఎన్నార్ైల అవసరాలకు అనుగుణంగా దర్శనం తేదీలను ఏర్పాటు చేయడంలో ఏపీఎన్నార్టీఎస్ సాయపడుతుంది.

చిత్తూరు జిల్లాలోని తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీకాళహస్తి వద్ద శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం, కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, విశాఖపట్నం సమీపంలో ఉన్న సింహాచలం ఆలయం. తూర్పు గోదావరి జిల్లాలోని అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం, విజయవాడలోని ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయం, ద్వారకా తిరుమల లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలలో దర్శనం చేసుకోవాలనుకునే ప్రవాస తెలుగు ప్రజలు పైన తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఏపీఎన్నార్టీఎస్ ను సంప్రదించవచ్చు.

## నవంబర్ నెలలో NRT దర్శనాల వివరాలు

| ఆలయాలు | విజ్ఞప్తులు | భక్తులు |
|---|---|---|
| తిరుపతి | 96 | 291 |
| శ్రీశైలం | 5 | 20 |
| ద్వారకా తిరుమల | 3 | 11 |
| సింహాచలం | 2 | 6 |
| ఇంద్రకీలాద్రి | 3 | 12 |
| శ్రీకాళహస్తి | 7 | 22 |
| కాణిపాకం | 2 | 9 |
| అన్నవరం | 1 | 4 |
| మొత్తం | 119 | 375 |



# నకిలీ కన్సల్టెన్సీకి ఏపీఎన్ఆర్టీఎస్ చెక్

» మోసపూరిత కన్సల్టెన్సీ గుట్టురట్టు

» ముగ్గురు యువకుల డబ్బు వాపస్

» ఏపీ ఎన్నారై సెల్




AP POLICE NRI CELL

ఈ రోజుల్లో నకిలీ కన్సల్టెన్సీలు పెరిగిపోతున్నాయి. విదేశాల్లో ఉద్యోగం సంపాదించాలన్న యువతీయువకుల ఆశలను కొన్ని ఫేక్ కన్సల్టెన్సీలు క్యాష్ చేసుకుంటున్నాయి. నమ్మకంగా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని ఆ తర్వాత మొహం చాటేస్తున్నాయి. ఇదేంటని నిలదీస్తే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకూ దిగుతున్నాయి. అయితే, ఇటువంటి వారికి ఏపీఎన్నార్టీఎస్ గట్టి షాకిచ్చింది. ఐర్లాండ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ముగ్గురు యువకులను మోసం చేయాలని చూసిన ఓ కన్సల్టెన్సీ గుట్టురట్టు చేసింది. చివరికి కాళ్లబేరానికి వచ్చిన ఆ కన్సల్టెన్సీ ముగ్గురు యువకుల దగ్గర తీసుకున్న డబ్బును తిరిగి ఇచ్చేసింది.

ఐర్లాండ్ లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికిన ఓ కన్సల్టెన్సీకి ముగ్గురు యువకులు రూ. 10,50,000/– చెల్లించారు. డబ్బులు తీసుకున్న తర్వాత ఆ కన్సల్టెన్సీ అసలు రంగు బయటపడింది. ఇంటర్వ్యూలంటూ కాలయాపన చేయడం, యువకులు ప్రశ్నిస్తే సరైన సమాధానాలు చెప్పకపోవడం, యువకులు ఫోన్ చేస్తే స్పందించకపోవడం వంటివి చేసింది. తమ డబ్బు తిరిగివ్వాలని అడిగితే రూ.80 వేలు మాత్రమే ఇస్తామని, మిగతావి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించింది. ఆ సమయంలో ఆ ముగ్గురు యువకులు ఏపీ ఎన్నారై సెల్ కు ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే ఆ కన్సల్టెన్సీ యజమానికి ఎన్నారై సెల్ నోటీసులు జారీ చేసింది. ఏపీ ఎన్నారై సెల్, ఏపీఎన్నార్టీఎస్ దెబ్బకు ఆ కన్సల్టెన్సీ యజమాని దిగొచ్చారు. యువకులతో చర్చలు జరిపి వారి డబ్బు మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు. సీఐడీ విచారణ వల్ల ఆ యువకులు మోసపోకుండా తమ డబ్బు తిరిగి దక్కించుకోగలిగారు.

AP Non Resident Telugu Society

# ఏపీ పెట్టుబడుల రక్షణ & భద్రత సెల్

### 1. కేసుల వివరాలు - నవంబరు 2025

**విభాగం / డిపార్ట్ మెంట్: ఏపీఎన్నార్టై సెల్**

| విభాగం | కేసుల సంఖ్య |
|---|---|
| సివిల్ / ఆస్తి వివాదాలు | 11 |
| వైవాహిక /మోసం | 9 |
| ఇతర కేసులు | 6 |
| మొత్తం కేసుల సంఖ్య | 26 |

### 2. అందుకున్న ఫోన్ కాల్స్

| వివరణ | మొత్తం కాల్స్ |
|---|---|
| ఇన్ కమింగ్ కాల్స్ | 153 |
| ఔట్ గోయింగ్ కాల్స్ | 281 |
| వాట్సాప్ కాల్స్ | 97 |
| **మొత్తం కాల్స్** | **531** |

### 3. తీసుకున్న చర్యలు - నవంబరు

| స్థితి | కేసుల సంఖ్య |
|---|---|
| విచారణలో ఉన్నవి | 25 |
| కోర్టులో పెండింగ్ ఉన్న పిటిషన్లు | 0 |
| పరిష్కారమైనవి | 1 |
| పిటిషనర్ నుంచి వివరాలు కావల్సినవి | 0 |
| **మొత్తం కేసుల సంఖ్య** | **26** |

### 6. చర్యల నివేదిక -2018 నుంచి ఇప్పటివరకు

| స్థితి | కేసుల సంఖ్య |
|---|---|
| పరిష్కరించినవి | 1083 |
| విచారణలో ఉన్నవి | 96 |
| మొత్తం కేసుల సంఖ్య | 1179 |

### 4. దేశాలవారీగా కేసుల వివరాలు

| క్ర.సం | దేశం పేరు | మొత్తం కేసులు |
|---|---|---|
| 1 | యూఎస్ఏ | 11 |
| 2 | జర్మనీ | 2 |
| 3 | ఆస్ట్రేలియా | 1 |
| 4 | మిడిల్ ఈస్ట్ | 7 |
| 5 | యూకే | 2 |
| 6 | ఇండియా | 3 |
| | **మొత్తం** | **26** |

### 5. విభాగాలవారీగా తీసుకున్న చర్యలు

| తీసుకున్న చర్య | మొత్తం కేసులు |
|---|---|
| రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినవి | 1 |
| స్థానిక పోలీసులకు సమాచారం అందించినవి | 24 |
| సీఐడీ (ఎన్నార్టై సెల్) పరిశీలనలో ఉన్నవి | 0 |
| ఇతర కేసులు (ఇంటెలిజెన్స్, మున్సిపల్ అధికారులు, ఏపీఎన్నార్టీ, కార్మిక శాఖ, ఆర్పీవో, ఆర్ఈఆర్ఏ, కోర్టులో సివిల్ కేసులు) | 0 |
| పిటిషనర్ నుంచి వివరాలు అవసరమైన కేసులు | 0 |
| పరిష్కరించినవి | 1 |
| కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు | 0 |
| పెద్దలతో పరిష్కరించిన కేసులు | — |
| నవంబరులో మొత్తం కేసుల సంఖ్య | 26 |

# సైబర్ నేరాలపై చట్టపరమైన అవగాహన అవసరం



ఈ డిజిటల్ యుగంలో సైబర్ క్రైమ్ లు నానాటికీ పెరిగిపోతున్నాయి. అందుకే, వాటిపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండడం, అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యం. ఒకవేళ సైబర్ నేరగాళ్ల బారిన పడితే ఏం చేయాలి? చట్టపరంగా ఏ రకంగా పోరాడాలి అన్న విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలి.

కర్ణుడికి కవచకుండలాల మాదిరిగా అరచేతికి స్మార్ట్ ఫోన్ అతుక్కుపోయిన ఈ హై టెక్ జమానాలో ప్రజలతోపాటు ప్రభుత్వాలకూ, పోలీసులకు సైబర్ నేరగాళ్లు సవాల్ విసురుతున్నారు. కంటికి కనపడని సైబర్ నేరగాడు ఏ దేశం నుంచి దొంగతనం చేశాడో కనుక్కునే లోపే మాయమైపోయే పరిస్థితులున్నాయి. అందుకే, మనదేశంలో సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, చట్టాలు ఏమిటి, శిక్షలు ఏమిటి అన్న విషయాలపై అవగాహన కల్పించే ప్రయత్నమే ఈ వ్యాసం.

1. సైబర్ నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరగాళ్లు కూడా అప్డేట్ అవుతున్నారు. ఫిషింగ్ మొదలు స్కామ్ ల వరకు పలు రకాల ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. భారత దేశం నుంచే కాకుండా విదేశాలలో ఉండి కూడా నేరాలు చేస్తున్న సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం అంత సులభం కాదు. మోసం, దొంగతనం, హ్యాకింగ్ వంటివి చేసిన సైబర్ కేటుగాడు ఒక ఐపీ నుంచి మరో ఐపీకి చాకచక్యంగా మారుతున్న నేపథ్యంలో పట్టుకోవడం కష్టతరమవుతోంది.

2. ఒక వ్యక్తి లేదా సిస్టమ్ లక్ష్యంగా విదేశాల నుంచి సైబర్ క్రైమ్ కు పాల్పడ్డ వారిని పట్టుకునేందుకు కఠిన చట్టాలున్నాయి. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023 యొక్క సెక్షన్ 1(5) ద్వారా భారత్ వెలుపల నుంచి సైబర్ నేరాలకు పాల్పడ్డ వారిని ప్రాసిక్యూట్ చేయవచ్చు. భారతదేశంలోని ఏదైనా కంప్యూటర్, సిస్టమ్ లేదా నెట్ వర్క్ టార్గెట్ గా విదేశాల నుంచి ఒక సైబర్ నేరగాడు నేరానికి పాల్పడితే భారత సంస్థలు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి ఈ సెక్షన్ ద్వారా దర్యాప్తు చేయవచ్చు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

3. వ్యక్తులకు వ్యతిరేక నేరాలు, ఆస్తికి వ్యతిరేక నేరాలు ప్రభుత్వానికి వ్యతిరేక నేరాలు ఐటీ యాక్ట్ 2000, ఐటీ యాక్ట్ 2000(సవరణ) పరిధిలోకి వస్తాయి.  ఐటీ చట్టం, 2008 చాప్టర్ XI నేరాలు మరియు శిక్షల జాబితాను వెల్లడిస్తుంది. గుర్తింపు దొంగతనం జరిగితే ఐటీ (సవరణ) చట్టం, 2008 యొక్క సెక్షన్ 66సి వర్తిస్తుంది.  ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు, లాగిన్ వివరాలు దొంగిలిస్తే గుర్తింపు దొంగతనం కిందకు వస్తుంది.

నకిలీ బ్యాంక్ ఆఫీసర్, నకిలీ కేవైసీ ధృవీకరణ, వేరొక వ్యక్తి గుర్తింపును వాడుకొని మోసం చేయడం వంటివి ఐటీ చట్టం, 2008 యొక్క సెక్షన్ 66డి కింద నేరాలు.  వ్యక్తిగత గోప్యత ఉల్లంఘన ఐటీ చట్టం, 2008 యొక్క సెక్షన్ 66ఈ కిందకు వస్తుంది. ఒక వ్యక్తి అనుమతి లేకుండా వారి నగ్న చిత్రాలను బయటపెట్టడం, స్మార్ట్ ఫోన్‌లు, రహస్య కెమెరాలలో చిత్రీకరించడం ఈ సెక్షన్ కింద నేరం.



ఐటీ చట్టం, 2008 యొక్క సెక్షన్ 66ఎఫ్ ను ముంబై 26/11 దాడుల తర్వాత ప్రవేశపెట్టారు. జాతీయ భద్రతకు భంగం కలిగించడం,  ప్రజల్లో భయాన్ని వ్యాప్తి చేయడం వంటివి ఈ సెక్షన్ కిందరు వస్తాయి.      ఐటీ చట్టం, 2008 యొక్క సెక్షన్లు 45, 63 & 66 హ్యాకింగ్ కు సంబంధించిన సెక్షన్లు. ఏదైనా కంప్యూటర్, సీసీ కెమెరా లేదా నెట్వర్క్ కు అనధికారికంగా అనుసంధానం కావడం, డేటాను దొంగిలించడం ఈ సెక్షన్ల ప్రకారం నేరం.

4 డిజిటల్ అరెస్ట్: ఈ మధ్యకాలంలో భారతదేశంలో కొత్త రకం సైబర్ మోసం ఇది. తమను తాము సీబీఐ, పోలీసు, ఈడి, ఎన్ఐఎ అధికారులమని చెప్పుకునే సైబర్ నేరగాళ్లు ప్రజలను డిజిటల్ అరెస్ట్ అని భయపెడుతుంటారు. వీడియో కాల్స్, నకిలీ ఆఫీసులు, నకిలీ నోటీసులు ఉపయోగించి అమాయకులను మోసం చేసి డబ్బులు కొట్టేస్తుంటారు. బాధితులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేసి డబ్బు చెల్లించకుంటే డిజిటల్ అరెస్టు అని భయపెడతారు.

ఈ తరహా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ (ఎమ్ఈ&ఐటీ) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ మరియు డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నిబంధనలు, 2021 (ఐటీ నిబంధనలు, 2021)కు సవరణలను నోటిఫై చేసింది. సోషల్ మీడియాకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆర్టికల్స్ 14, 19 మరియు 21 కింద యూజర్లకు హామీ ఇచ్చిన హక్కులను గౌరవించాలని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, ప్రైవసీ పాలసీ మరియు యూజర్ అగ్రిమెంట్ రాజ్యాంగం యొక్క 8వ షెడ్యూల్‌లో జాబితా చేయబడిన అన్ని భాషల్లో అందుబాటులో ఉంచాలని కూడా కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి.

**ముగింపు:** సైబర్ క్రైమ్‌లు నానాటికీ పెరిగిపోతున్నాయి. కాబట్టి, ఐటీ యాక్ట్ తో పాటు బీఎన్ఎస్ కింద సైబర్ నేరాలకు సంబంధించిన సెక్షన్లపై అవగాహన కలిగి ఉండాలి.

# ఆంధ్రప్రదేశ్: వారసత్వం, రుచులు, చారిత్రక ప్రదేశాలు

భారతదేశపు సాంస్కృతిక వైవిధ్యానికి ఆంధ్రప్రదేశ్ సాక్ష్యంగా నిలుస్తుంది. భౌగోళికపరమైన రహస్యాలను దాచుకున్న పురాతన గుహలు....సాహిత్య మహాకావ్యాలు పురుడుపోసుకన్న సభలు..దైవానుగ్రహాన్న పొందిన శాస్త్రీయ నృత్య రూపాలు....స్వాతంత్ర్య పోరాటాలను ప్రజ్వలించిన విప్లవ వీరులు...భౌగోళిక గుర్తింపు పొందిన గుంటూరు కారం...ఇలా ఆంధ్రా గొప్పదనానికి ప్రతీక అయిన 5 అంశాలు ఇవి.

## నల్లకారం – ఆంధ్రా ప్రజలకు ఇదో ఎమోషన్

నల్లకారం..ఈ కాలం వారికి దీని గురించి పెద్దగా తెలియక పోవచ్చు. కానీ, పాత తరం వారికి మాత్రం ఈ ప్రాచీన వంటకం ఒక ఎమోషన్. 1970–80 కాలం మనుషులకు నల్లకారం లేకుండా భోజనం పూర్తి కాదంటే అతిశయోక్తి కాదు. ఇంకా చెప్పాలంటే కొన్ని జబ్బులకు నల్లాకారమే మందు. వేయించిన మినపప్పు, గుంటూరు ఎర్ర మిర్చి, జీలకర్ర, వెల్లుల్లి, చింతపండు, కరివేపాకుల మిశ్రమంతో ఘుమఘుమలాడే నల్లకారం గురించి చదువుతుంటేనే నోరూరుతోంది కదూ!

తరతరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ వంటల్లో నల్లకారాన్ని ఒక భాగంగా చేసుకున్నారు. పులుపు, కారాల చక్కటి కలయికలో తయారైన ఈ నల్లకారాన్న వేడి వేడి అన్నం, దేశీ నెయ్యితో కలిపి తింటే...ఆ టేస్ట్ వేరే లెవల్! ఇక, దోశలు, ఇడ్లీలపై నల్ల కారం చల్లుకొని ఆస్వాదించేవారు. సాధారణ భోజనానికి సంప్రదాయపు రుచిని అందిస్తుందీ నల్లకారం.





info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# బొర్రా&బెలూం గుహలు... ప్రకృతి చెక్కిన అందాలు

ప్రపంచంలో రెండవ, దేశంలోనే అతి పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు ప్రసిద్ధి చెందాయి. దేశ పర్యాటక ప్రదేశాల్లో రాష్ట్రంలోని బెలూం గుహలకు స్థానం దక్కుతుందని అన్నా





ఆంధ్రప్రదేశ్ భూగర్భ అద్భుతాలను ఆస్వాదించాలంటే బొర్రా, బెలూం గుహలను తప్పక సందర్శించాల్సిందే. తూర్పు కనుమల్లో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన బొర్రా గుహలు, కర్నూలు జిల్లాలోని బెలుం గుహలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందాయి. నీటి కోత శిల్పిగా మారి చెక్కిందా అన్నట్లు ఈ గుహలు సహజంగా ఏర్పడ్డాయి.

సున్నపురాయితో ఉన్న ఈ గుహలు స్టాలక్టైట్లు, స్టాలాగ్మైట్లు మరియు భూమి లోపలి సెలయేళ్లను బహిర్గతం చేస్తాయి. లైటింగ్ వెలుగులో ఈ ప్రాచీన నిర్మాణాలు ఎంతో కాంతివంతంగా, అద్భుతంగా దర్శనమిస్తాయి. ఇరుకైన దారులలో నడుచుకుంటూ వెళ్లి, బొర్రాలో ప్రకృతి సహజంగా ఏర్పడిన శివలింగ ఆకృతులు చూసి ఎవరైనా తన్మయత్వం చెందాల్సిందే. విశాలమైన బెలూం గుహలలో నీటి చుక్కల సంగీతం ఆస్వాదించేందుకు రెండు చెవులూ చాలవు. ప్రపంచంలోని అత్యద్భుతమైన గుహల జాబితాలో చోటు దక్కించుకున్న బొర్రా, బెలూం గుహలను జీవితంలో ఒక్కసారైనా సందర్శించాల్సిందే.

## తెలుగు సాహిత్యపు ఆణిముత్యం ఆముక్తమాల్యద

1509–1529 మధ్య విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన మహారాజు శ్రీ కృష్ణదేవరాయలు పరిపాలనా దక్షతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. పాలనతో పాటు కళలు, సాహిత్యంపై ఆయనకు ఎంతో పట్టు ఉంది. ఆంధ్ర భోజుడనే బిరుదు పొందిన శ్రీ కృష్ణదేవరాయలి పాలనలో ఆంధ్రా ప్రాంతం సంపద, సైనిక శక్తి, సాంస్కృతిక వైభవంతో స్వర్ణయుగాన్ని తలపించింది. శ్రీ మహావిష్ణువు అంటే అమితమైన భక్తి ఉన్న శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు మహాకావ్యం ఆముక్తమాల్యదను రచించారు.

ఆంధ్ర భక్త కవయిత్రి ఆండాళ్ దివ్య ప్రేమకథను ఆముక్త మాల్యద వర్ణిస్తుంది. ప్రాకృతంపై రాయలవారికున్న ప్రావీణ్యానికి ప్రతీక ఈ ఆముక్త మాల్యద. తెలుగు సాహిత్యంలో ఓ మైలురాయిగా శ్రీ కృష్ణదేవరాయలు రచించిన ఈ కావ్యం నిలిచిపోయింది.



# కూచిపూడి..ఊరి పేరే నృత్యంగా మారింది

భారత దేశపు సంస్కృతీసంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. మన దేశపు నృత్యకళలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. శాస్త్రీయ నృత్య కళలలో కూచిపూడికి ప్రత్యేకమైన స్థానం ఉంది. కృష్ణా జిల్లాలోని కూచిపూడి గ్రామంలో 17వ శతాబ్దంలో ఈ శాస్రీయ నృత్యరూపం పురుడుపోసుకుంది. ఆ ఊరిపేరే నృత్యంపేరుగా ఖ్యాతిగడించింది. నృత్తం (శుద్ధ నృత్యం), నృత్యం (భావప్రధాన నృత్యం), మరియు నాట్యం (నాటకం) లను అద్భుత మేళవింపు కూచిపూడి. మెరుపు వేగంతో కాళ్లను కదిలిస్తూ (తట్టజీళ్లు), సూక్ష్మమైన ముద్రలు,





హస్తాభినయాలు ఈ నాట్యం ప్రత్యేకత. ఒకరు లేదా సమైహంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తుంటారు.

అసాధారణమైన చురుకుదనం కలిగి ఉండడం, హావభావాలను ముఖ కవళికలలో ప్రతిబింబచగలగడం కూచిపూడి నృత్యంలో ఎంతో ముఖ్యం. ఇత్తడి రేకుపై కూచిపూడి నృత్యం చేయడం కత్తిమీద సాముతో సమానం. భక్తిభావంతో నృత్యం చేయడం, ముఖ కవళికలతో కథను చెప్పగలగడం సాధారణ విషయం కాదు. యామిని కృష్ణమూర్తి, రాజా, రాధా రెడ్డి వంటి ప్రముఖ నృత్యకారులు కూచిపూడి ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు

భారత స్వాతంత్ర్యపోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తెల్లదొరల తూటాలకు రొమ్ము చూపి ఎదురు నిలిచిన అడవి బిడ్డ అల్లూరి. 1897 జులై 4న జన్మించిన అల్లూరి సీతారామరాజు ఆదివాసీలతో కలిసి బ్రిటీషువారిపై తిరుగుబాటు చేశాడు. బ్రిటిష్ అటవీ చట్టాలకు వ్యతిరేకంగా 1922–1924 మధ్య రంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. ఆ కాలంలోనే ఆదివాసీలకు గెరిల్లా యుద్ధ విధానాలు నేర్పిన వీరుడు అల్లూరి. ఎంతో ధైర్యసాహసాలతో పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలు స్వాధీనం చేసుకుని బ్రిటిషు వారికి కంటిమీద కునుకులేకుండా చేశాడు.




1924 మే 7న 27 ఏళ్ల వయసులో చింతపల్లిలో బ్రిటిష్ వారు దొంగదెబ్బ తీసి అల్లూరిని బలి తీసుకున్నారు. కుట్ర పన్ని అల్లూరిని పట్టుకొని కాల్చి చంపారు బ్రిటిషు వారు. మన్యం వీరుడు బిరుదు పొందిన అల్లూరి సీతారామరాజు త్యాగాలను నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో ఓ జిల్లాకు ఆయన పేరు పెట్టారు. అల్లూరి జయంతిని ప్రభుత్వం నిర్వహిస్తోంది.



NRT
AP Non Resident Telugu Society

**SCAN Here for APNRTS**
**Membership QUICK Registration**

HELP LINE
+91 8632340678
+91 8500027678
24 HOURS
MORE INFORMATION
https://apnrts.ap.gov.in
info@apnrts.com

Powered by NamastheAndhra.com